RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 96 ఆదివారం 11-08-2024 పేజీలు :04 వెల:రూ. 2.00

## కూటమి అభ్యర్థిని తేల్చుకోవడం లేదు

### 12న నామినేషన్ వేస్తానన్న బొత్స

విశాఖపట్నం,ఆగస్ట్10 : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. జీవీఎంసీ కార్పొరేటర్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారు. నియోజకవర్గాల వారీగా ఎంపీటీసీలు, జెడ్పీటీసీ కౌన్సిలర్లతో సమవేశమయ్యారు. నేటితో ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదటి విడత ప్రచారం పూర్తి కానుంది. అభ్యర్థి ఎవరనేది కూటమి నేతలు తేల్చుకోలేకపోతున్నారు. అభ్యర్థి ఎంపికపై బేధాభిప్రాయాలు కారణంగా కూటమి నాయకులు తర్జనభజన పడుతున్నారు. కార్పొరేటర్ల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, 12వ తేదీన నామినేషన్ వేస్తున్నానని.. ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 30వ తేదీ తర్వాత తమ వ్యూహం ఏంటో మీకు అర్థమవుతుందని బొత్స అన్నారు. మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ తమకు బలం ఉంది కాబట్టే పోటీ చేస్తున్నామని.. బొత్స గెలిస్తే కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. బలం లేకపోయినా ప్రలోభాలతో కూటమి నేతలు గెలవాలని చూస్తున్నారు. టీడీపీకి బలం లేకపోయినా.. బలం ఉందని ప్రచారం చేస్తున్నారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# వయనాడ్ బాధితులకు అండ



### క్షతగాత్రులకు మోడీ పరామర్శ
### ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం
### సిఎం పినరయ్‌తో కలసి సమీక్ష
### అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ



తిరువనంతపురం,ఆగస్ట్10: కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటిం చారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరద లతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందల మంది తమ సర్వస్వాన్ని కోల్పోయా రని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితు లకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శిం చాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పో యిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘ టన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లా డాను. మేము సహాయం అందజేస్తా మని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# తెలంగాణలో టిడిపి బలోపేతానికి కృషి

### త్వరలోనే కొత్త అధ్యక్షుడి నియామకం
### సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చించిన బాబు



హైదరాబాద్,ఆగస్ట్10 : తెలుగు ప్రజల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని, తెలంగానలోనూ పార్టీ బలోపేతం కావాల్సి ఉందని టిడిపి అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ముఖ్య నేతలతో చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. తెలంగాణాలో పార్టీ పునర్నిర్మాణం పై చర్చ జరిగింది., ప్రస్తుతం ఉన్న పార్టీ పదవులు అన్ని రద్దు చేసినట్లు.., రాష్ట్ర నూతన అధ్యక్ష ఎన్నికకు త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపట్టాలని చంద్రబాబు సూశించారు. తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చేలా పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. అందరినీ చూడడానికి ఇక్కడికి వచ్చాను. ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క సారే వచ్చాను. మరోసారి ఇక్కడ అందరినీ కలిసి రెండు గంటలు గడుపుదామని వచ్చాను. ఇక్కడ వచ్చిన తరువాత నాకు ఇచ్చిన ప్రతి అప్లికేషన్ తీసుకున్నాను. ఇక్కడ పార్టీ నీ మరోసారి బలోపేతం చేయాలని అందరూ కోరుకుంటున్నారు.. ఇక్కడ పార్టీలో పని చేయడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు.. వారందరి కోసం పార్టీ బలపర్చాలని అనుకుంటున్నాము.. పార్టీ ఎలా బలపర్చాలనేది ఆలోచన చేస్తున్నాము.. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితిలో ఇక్కడ అధ్యక్షున్ని పెట్టలేదు.. ఇక్కడ గత రెండు ఎన్నికలకి దూరంగా ఉన్నాము.. ఊహా జనిత ప్రశ్నలకు సమాధానం చెప్పాను..పార్టీ ని ఎలా బలోపేతం చేయాలని, ప్రజలకు ఎలా సేవలు అందించాలి అనేది ఆలోచిస్తునాం.. తెలుగు ప్రజల కోసం నిరంతరం పని చేసిన పార్టీ టీడీపీ. ఆంధ్రపదేశ్ లో వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దానిని దారిలోకి తెచ్చుకోవాలి. తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. తెలుగు ప్రజల మనోభావాల కోసం పని చేస్తాము. ఇప్పుడు ఏపీలో ఆలయాలపై దాడులు జరగడం లేదు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడి చేసిన వారిని పై చర్యలు తీసుకుంటాం. తెలంగాణలో తెలుగు జాతి ఎదగాలి. విజన్ 2047 కోసం పనిచేస్తాం. 2047 వరకు ప్రపంచంలో ఉన్న తెలుగు వారు ఉన్నత స్థాయిలో ఉండేలా చేయడం నా లక్ష్యం. ఆ రోజు 2024 అని మాట్లాడితే నన్ను 420 అన్నారు. సెల్ ఫోన్ గురుంచి మాట్లాడితే నన్ను హేళన చేశారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాలు టెక్నాలజీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతాయని ఆయన అన్నారు. అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

### పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్,ఆగస్ట్10 : తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిసామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మో హన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటు న్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కొ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

## బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

### సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం
### 61మంది ప్రయాణికుల దుర్మరణం

న్యూఢిల్లీ,ఆగస్ట్10 : బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సావోపాలో వద్ద ఓ విమానం అదుపు తప్పి కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 61 మంది ప్రాణాలు కోల్పోయారు. సోషల్ మీడియాలో ఈ ప్రమాద దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. గాల్లో అదుపు తప్పి చక్కర్లు కొట్టిన విమానం ఒక్కసారిగా కూలిపోయింది. భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి పక్కనే ఇళ్లున్నాయి. వాటి వెనకాల చెట్ల పొదల్లో కూలిపోయింది. విమానంలో ఉన్న వాళ్లలో ఒక్కరు కూడా ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఓ ఇల్లు ధ్వంసమైనట్టు తెలిపారు. స్థానికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లూలా డా సిల్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ ఓ నిముషం మౌనం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై స్పందించింది. కాస్కావెల్ నుంచి టేకాఫ్ అయిన విమానం..విన్హెడో టౌన్‌లో ప్రమాదానికి గురైనట్టు వెల్లడించింది. అయితే...ఈ ప్రమాదానికి కారణమేంటన్నది మాత్రం ఇంకా తెలియలేదని వివరించింది. విచారణ జరుగుతోందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతోంది. ప్రమాదానికి ముందు చేసిన ట్రాకింగ్ ప్రకారం విమానం 4,100 అడుగుల ఎత్తులో ఉంది. సావోపాలోకి వచ్చే సమయంలోనే ఇలా కుప్ప కూలిపోయింది. ప్రత్యక్ష సాక్ష్యులు ఈ ప్రమాదాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. కొంచెంలో పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే విమానం నేరుగా తమ ఇళ్లపై పడిపోయేదని వివరిస్తున్నారు. ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్టుగా అనిపించిందని అంటున్నారు. ఈ శబ్దం విన్న వెంటనే చాలా మంది బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇళ్ల వెనకాలే పొదల్లో విమానం పడిపోవడాన్ని చూసి షాక్ అయ్యారు.



## మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం

### అమరావతిలో ఏర్పాటు చేయడం సముచితం
### కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు



బాపట్ల,ఆగస్ట్10 : రాజధాని అమరావతిలో మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం ఏర్పాటు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జాగర్లమూడిలో మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.. చీరాల రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వెంకయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. నిస్వార్థ సేవా మూర్తి మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి. దాతృత్వం, మానవత్వం, పాలన దక్షత, స్నేహ సౌరభం కలిగిన వ్యక్తి కుప్పుస్వామి. అన్నదానం కన్నా విద్యా దానం గొప్పదని చెప్పిన మహనీయుడు. అలాంటి వారి గురించి నేటి తరాలకు తెలియాలి. అమరావతిలో వారి చరిత్రలతో మ్యూజియం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు సైతం పల్లెల వైపు చూడని సమయంలో గ్రామాల అభివృద్ధికి వారు కృషి చేశారు. రాజకీయ నాయకులకు సానుకూల దృక్పథం ఉండాలి. గత ప్రభుత్వంలో ఏపీ అసెంబ్లీలో బూతులు మాట్లాడారు. అలాంటి వారికి బూత్‌లో ఓట్లు వేయకుండా ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి. రాజకీయాల్లో నేను ఒక్కటే మార్గం.. ఒక్కటే పార్టీలో ముందుకు సాగాను. పిల్లలందరూ అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మలతో గడిపే విధంగా తల్లిదండ్రులు పోత్సహించాలి. అలా చేస్తేనే వారికి మన సంప్రదాయాలు, విలువలు తెలుస్తాయి. నా చిన్నతనంలోనే మా అమ్మ గేదె పొడిచి చనిపోయారు. అమ్మమ్మ, తాతయ్యల వద్దే లోకజ్ఞానం నేర్చుకున్నా. తాతతో కలిసి పొలం పనులకు వెళ్లేవాడిని. వ్యవసాయం మన సంస్కృతి, సంప్రదాయం అని తెలిసేలా పిల్లలను తీర్చిదిద్దాలి' అని అన్నారు.

## దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు

### చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
### అవగాహనా వాకథాన్‌లో హోంమంత్రి అనిత





విజయవాడ,ఆగస్ట్10: దేశంలో సైబర్ నేరాలు పెరుగుతు న్నాయని, చదువుకున్న వారు సైతం మోసపోతున్నారని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపా రు. 4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730 కోట్ల విలువైన సైబర్ నేరాలు జరిగాయని అనిత తెలిపా రు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన, ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అనేక సామాజిక మాధ్యమాలు, యాప్‌లకు పౌరులు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతోందన్నారు. లోన్‌యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి పలువురు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని చెప్పారు.

ప్రస్థానం తెలుగు దినపత్రిక మన దేశం..మన హక్కు

ఆదివారం 11-08-2024

# సంపాదకీయం

ఆదివారం 11-08-2024 ప్రస్థానం

## ఉపకులాల రిజర్వేషన్ సరే... లెక్కలు సంగతేంటీ

ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబా టులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈ నేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభా వారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుంది. కులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కులగణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అత్యంత అణగారిన కులసమూహాలు భరిస్తున్న చారిత్రక అన్యాయాలను తొలగించే సాధనంగా భారతదేశంలో కుల ఆధారిత రిజర్వేషన్ మొత్తం మార్గం (పథం) అనేక సామాజిక, -రాజకీయ, చట్టపరమైన సవాళ్లతో చుట్టుముట్టబడింది. నేడు మన ముందున్నటువంటి కీలకమైన ముఖ్య అంశం ఏమిటంటే మనుస్మృతిచే ఉపమానవులుగా భావించబడిన 'అంటరాని' షెడ్యూల్డ్ కులం (ఎస్సి) లేదా 'దళితులు'లోని ఉప-కుల సమూహాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ గురించి నేడు చర్చ జరుగుతున్నది. దీనికి సంబంధించి, కొన్ని రాష్ట్ర శాసన సభలు ఉపకులాల ఆధారంగా రిజర్వేషన్ కోసం చట్టాలను రూపొందించినప్పటికీ, 2009 నుండి ఉపకుల రిజర్వేషన్లు అమలులో మాత్రం దీనికి సంబంధించి తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే అత్యంత విజయవంతమైనది. మరోవైపు, కర్ణాటకలో ఉపకులాల రిజర్వేషన్‌పై 2012లో సదాశివ కమిషన్ తన నివేదికను సమర్పించింది. కర్ణాటకలోని వరుసగా వచ్చిన ప్రభుత్వాలు అది సిఫార్సు చేసిన షెడ్యూల్డ్ కులాల అంతర్గత కోటాను అమలు చేయలేకపోయాయి. అయితే అఖిల భారతస్థాయిలో ఉపకుల సమూహాల మధ్య రిజర్వేషన్ల అసమాన పంపిణీతో సహా కులాంతర అసమానతలు, అసమానతలకు సంబంధించి సమగ్రమైన, ఖచ్చితమైన డేటా ఇప్పటికీ లేదు. అటువంటి డేటా గనుక ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగలులోని అత్యంత వెనుకబడిన, అట్టడుగు వర్గాలను గుర్తించడంలో, వారి సమర్థవంతమైన అభ్యున్నతికి సంబంధించిన విధానాలను రూపొందించడంలో కూడా సహాయపడుతుంది. ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబాటులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈనేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభావారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుందికులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే మనువాద బ్రాహ్మణ, ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కుల గణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు కుల నిర్మూలన దిశలో మొదటి అడుగువేయాలనే దానికి కుల గణన అనివార్యమైన చర్య. కులం నిర్దిష్ట వాస్తవికతను గుర్తించడానికి కులగణన ప్రధానంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఎస్సి, ఎస్టిలకు ఉపకుల రిజర్వేషన్లపై ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆగస్టు 2వ తేదీ ఇచ్చిన తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. కులాంతర అసమానతలను నిర్ణయించడానికి మొదటి అడుగు అయిన అనివార్యమైన, విశ్వసనీయమైన కులగణన ఆవశ్యకత గురించి ఈ తీర్పు అసలు ప్రస్తావించలేదు. తమ పరిశీలనలో 'ఉప-కులం' తీర్పులో భాగమైన న్యాయమూర్తులు కూడా కట్టుబడి ఉండకపోయినా, షెడ్యూల్డ్ కులాల వర్గానికి కూడా 'క్రీమిలేయర్' అజెండాను విస్తరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారని వెల్లడించారు. తీర్పులో భాగమైన జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రత్యేకించి రిజర్వేషన్ ప్రయోజనాల నుండి వారిని పూర్తిగా మినహాయిం చడానికి 'ఎస్సిలు, ఎస్టిలలో క్రీమిలేయర్‌ని గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విధానాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్థికస్థితి మార్పు అనేది అంటరానితనం, కుల అణచివేతను మార్చదు అనే అవగాహనను ఇది ఘోరంగా ఉల్లంఘిం చడమే అవుతుంది. ఒకవైపు క్రీమిలేయర్, ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యు ఎస్) రిజర్వేషన్‌లు రెండింటినీ సమర్థిస్తూ అదే సమయం లో షెడ్యూల్డ్ కులం/ షెడ్యూల్డ్ తెగలులో ఉపకులాల రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు నిలబడిన హిందుత్వ ఫాసిస్ట్ శక్తుల మొత్తం వర్ణపటం కూడా ఇదే దృక్పథాన్ని పంచుకుంటుంది. ఒకవైపు సుప్రీం కోర్టు ఉపకుల తీర్పును సమర్థిస్తూ, మరొక వైపు వ్యతిరేకిస్తున్న శక్తులు, వారి మిత్రపక్షాల ద్వంద్వ ఆటను అన్ని కుల వ్యతిరేక ప్రజాతంత్ర శక్తులు చూడాల్సిన సమయం ఆసన్నమైంది. కులగణన ద్వారా కులానికి సంబంధించిన నిర్దిష్టమైన, సాక్ష్యం- ఆధారిత డేటాను సేకరిం చడం, బహిరంగంగా విడుదల చేయడంపై వారికి అయిష్టత.

# బీజేపీతో తాడో పేడోనా..!

న్యూఢిల్లీ, ఆగస్టు 10 (న్యూస్ పల్స్) బిజెపి హై కమాండ్ తో జగన్ తాడోపేడోకు సిద్ధమయ్యారా? ఇక లాభం లేదని ఆ నిర్ణయానికి వచ్చారా? ఇండియా కూటమితో చేతులు కలపాలని చూస్తున్నారా? అందుకే పార్లమెంట్లో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించారు? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ సార్వత్రిక ఎన్నికల ముందు వరకు బిజెపితో వైసిపి చెట్టాపట్టాలు వేసుకొని తిరిగింది. గత ఐదు సంవత్సరాలుగా బిజెపికి వైసిపి ఎనలేని సహకారం అందించింది. అవసరం ఉన్నా లేకున్నా కేంద్రం ప్రవేశపెట్టి బిల్లులకు మద్దతు తెలిపింది. ఏనాడు మారు మాట్లాడలేదు. అదే సమయంలో ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితులకు తగ్గట్టు కేంద్రం వైసీపీకి సాయం అందించేది. కానీ ఎన్నికల వ్యూహంలో భాగంగా టిడిపి తో జతకట్టింది బిజెపి. రాష్ట్రంలో టిడిపి కూటమిలో , కేంద్రంలో ఎన్డీఏలో పరస్పరం అధికారం పంచుకోవడంతో.. బిజెపి సైతం వైసీపీని దూరం పెట్టాల్సి వచ్చింది. అటు వైసీపీ సైతం ఏదో నిర్ణయం తీసుకోక అనివార్య పరిస్థితి. కేంద్రంలో కీలకంగా ఉన్న టిడిపి మాట కంటే.. తమను పరిగణలోకి తీసుకునే అవకాశం లేదని జగన్ ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే మొన్న ఇండియా కూటమి పార్టీలను సమీకరిస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు. కాంగ్రెస్ మినహాయించి ఇండియా కూటమి పార్టీలన్నీ మద్దతు తెలిపాయి. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితులు, ఏపీలో పార్టీ ఉనికికి జగన్ ఇండియా కోటమి వైపు అడుగులు వేయని పరిస్థితి ఏర్పడింది. ఎన్డీఏ ప్రభుత్వ సుస్థిరతకు తెలుగుదేశం పార్టీ కీలకం. ఆ పార్టీ గెలిచిన 16 పార్లమెంటు స్థానాలు ఎన్డీఏ కు అవసరం. అదే సమయంలో రాజ్యసభలో బిజెపి బలం తాత్కాలికంగా తగ్గింది. వైసిపి పదకొండు మంది రాజ్యసభ సభ్యుల అవసరం ఏర్పడింది. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికలతో బి జె డి బలం కూడా దూరమైంది. ఆ పార్టీకి 9 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఒడిస్సా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేడిని విభేదించి ఒంటరిగా పోటీ చేసిన బిజెపి అధికారంలోకి వచ్చింది. అయితే తనను మోసం చేసి బిజెపి అధికారంలోకి వచ్చిందని బిజెడి కోపంగా ఉంది. అందుకే ఆ పార్టీ సైతం బిజెపికి దూరమైంది. వైసీపీ సైతం యూటర్న్ తీసుకోవడంతో ఎన్డీఏ ప్రభుత్వానికి చుక్కెదురు అయింది. రాజ్యసభలో బిజెపి మెజారిటీకి 12 ఎంపీ స్థానాలు దూరంగా ఉండడంతో కీలక బిల్లులకు మోక్షం కలగడం లేదు. మరో రెండు రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా రాజకీయ ప్రయోజనం కోసం.. బిజెపి వాక్ఫ చట్టాన్ని సవరించాలని ప్రయత్నిస్తోంది. అందుకు సంబంధించి బిల్లును రాజ్యసభలో పెట్టింది. అంతకంటే ముందు లోక్సభలో ఆ బిల్లుకు ఆమోదం లభించింది. అయితే ఇప్పటివరకు ఎన్డీఏకు సహకరించిన వైసిపి, బిజెడి వ్యతిరేకించాయి. అయితే లోక్ సభలో సంపూర్ణ బలం ఉ ఒడడంతో ఆ బిల్లు నెగ్గ కలిగింది. అయితే ఈ పరిణామంతో జగన్ ఒక స్థిర నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్లో ఏపీ విషయంలో వైసీపీకి ఇండియా కూటమి పార్టీలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో అధికార కూటమితో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయంటూ ఇండియా కూటమిక్ పార్టీల ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులు చూస్తుంటే జగన్ ఇండియా కూటమిలోకి వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అయితే వైసిపి వ్యవహార శైలి పై అనుమానం వచ్చిన కేంద్ర ప్రభుత్వం ముందస్తు వ్యూహం పన్నింది. ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది. మరి కొద్ది రోజుల్లో రాజ్యసభ ఎన్నికలు జరగనుండడం.. బిజెపి బలం పెరగనుండడంతో ఈ నిర్ణయానికి వచ్చింది. అంతవరకు బిల్లు జాప్యానికి నిర్ణయం తీసుకుంది. వైసిపి ఒక నిర్ణయానికి రాగా.. బిజెపి సైతం వైసీపీ విషయంలో సీరియస్ గా ఆలోచన చేయడం ప్రారంభించింది.

# పీపీపీ మోడల్ లో టోల్ గేట్స్....

కర్నూలు,ఆగస్టు 10 రాష్ట్ర రహదారులపైన టోల్‌గేట్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం ఇక నుంచి పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రజలపై భారాలు పడతాయని చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చర్చానీయాంశంగా మారింది. రాష్ట్ర రహదారులను కూడా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) మోడల్‌లో చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రిత్వ శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఇప్పటి వరకు జాతీయ రహదారులకే పరిమితం అయిన టోల్ టాక్స్, ఇప్పుడు రాష్ట్ర రహదారులకు కూడా వర్తిస్తుందని చర్చ జరుగుతోంది. ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగి, భరించలేని విధంగా ఉ న్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర రాహదారులపై టోల్‌గేట్లు పెట్టి టోల్ ట్యాక్స్ వసూలు చేస్తే అదనపు భారమే అవుతుంది. దీనివల్ల ప్రజలపై భారాలు పడతాయని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో 8,500 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు, 12,653 కిలో మీటర్ల మేర రాష్ట్ర రహదారులు, 32,725 కిలో మీటర్ల మేర జిల్లా రహదారులు ఉన్నాయి. ఇప్పటికే 8,500 కిలో మీట్లర జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికులకు, వాహన యజమా నులకు టోల్ ఛార్జీల భారం పడుతోంది. ఇప్పుడు 12,653 కిలో మీటర్ల మేర ఉన్న రాష్ట్ర రహదారులను పీపీపీ పద్ధతిలో చేపట్టి టోల్ వసూలు చేస్తే ప్రజలపై భారం అధికమవు తుంది. అయితే 12,653 కిలో మీటర్ల రాష్ట్ర రహదారులు కూడా పీపీపీ పద్ధతిలో చేపట్టి టోల్ వసూలు చేసేందుకు గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2016లోనే నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు రాష్ట్రంలో 31 రోడ్లను పీపీపీ పద్ధతిలో చేపట్టాలని కూడా ప్రభుత్వం నిర్ణయించేసింది. కానీ అప్పటికే కరెంటు ఛార్జీలు పెంపు, రాష్ట్రంలో ప్రత్యేక హోదా ఉద్యమంతో అదికాస్తా మధ్యలోనే ఆగిపోయింది. అయితే 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఓటమి చెంది, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అది ఆగిపోయింది. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు నాటి నిర్ణయాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. గతంలో గుర్తించిన 31 రోడ్లలో 14 రోడ్లను 1,000 కిలో మీటర్ల పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పీపీపీ మోడల్‌లో చేపట్టేందుకు కార్యచరణను రూపొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగడం వల్ల కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్ర రహదారులకు కూడా టోల్ ట్యాక్స్ వసూలు చేయడం దారుణమని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకో వాలని, లేకపోతే మిగతా ట్యాక్స్‌లన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రహదారులపై టోల్ ఛార్జీలు వసూలు చేయాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ.శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. రోడ్లను అభివృద్ధి చేయడం, వాటిని సక్రమంగా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. ఇప్పటికే వాహనదారులకు లైఫ్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, డీజీల్, పెట్రోల్‌పై సెస్‌లు వేయడంతో భారం పెరుగుతోందని అన్నారు. ఈ ప్రతిపాదన రాష్ట్ర రవాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుం దని, రాష్ట్ర ప్రజలపై అదనపు భారం పడకుండా రాష్ట్ర రహదారులపై టోల్ ట్యాక్స్ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు.

# మరో ఆరో నెలలు అంతరిక్షంలోనేనా..?

న్యూయార్క్, ఆగస్టు 10, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వరుసగా మూడోసారి వెళ్లి రికార్డు సృష్టించింది. భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ గతంలో రెండుసార్లు ఆమె ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చారు. ఎక్కువ సేపు అంత రిక్షంలో వాక్ చేసిన మహిళగా కూడా సునీతా విలియమ్స్ రికార్డు సృష్టించారు. తాజాగా ఆమె జూన్ 6వ తేదీన మూడో విడత అంతరిక్షంలోకి వెళ్లారు. మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో కలిసి వెళ్లారు. బోయింగ్



సంస్థ తయారు చేసిన స్టార్‌లైనర్ వ్యోమ నౌకలో వెళ్లారు. ఈ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా రెండు సార్లు కౌంట్‌డౌన్ నిలిపివేసింది నాసా. మూడోసారి జూన్ 6న స్టార్‌లైనర్‌లో ఇద్దరు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు బయల్దేరారు. ఐఎస్ఎస్‌కు చేరుకోకముందే.. స్టార్‌లైనర్‌లో నుంచి హీలియం లీక్ అవుతున్నట్లు నాసా గుర్తించింది. అయితే ఇద్దరూ క్షేమంగా గమ్యం చేరారు. 15 రోజుల్లో అంటే జూన్ 14న వారు తిరిగి భూమికి రావాల్సి ఉంది. కానీ స్టార్‌లైనర్‌కు చేపట్టిన మరమ్మతులు ఫలించడం లేదు. దీంతో ఇప్పటికీ వారు ఐఎస్ఎస్‌లోనే ఉన్నారు. సాంకేతిక కారణాలతో మరికొన్ని రోజులు అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మరో ఆరు నెలలు అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉ ఒడనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాసా తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్వి విల్మోర్‌పై రాకపై కీలక అప్‌డేట్ ఇచ్చింది. 'బోయింగ్ స్టారైనర్ తిరిగి భూమ్మీద ల్యాండ్ అయ్యేందుకు సురక్షితంగా లేకపోతే.. వ్యోమగాములను తీసుకొచ్చేందుకు ఎంచుకున్న ఆప్షన్లలో ఒకటి 2025 ఫిబ్రవరిలో ఉంది. అది కూడా స్పేక్స్ ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకతో..' అని నాసా పేర్కొంది. దీన్నిబట్టి చూస్తుంటే సునీత, విల్మార్ మరో ఆరు నెలల పాటు ఐఎస్ఎస్‌లోనే ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. వారిని తీసుకొచ్చేందుకు నాసా అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. స్పేక్స్ క్రూ?9 మిషన్‌లో భాగంగా ఇద్దరు వ్యోమగాములతో క్రూ డ్రాగన్ను పంపించే అవకాశాలున్నాయి. ఈ ఏడాది సెప్టెంబరులో ఈ ప్రయోగం ఉండొచ్చని సమాచారం. ఈ వ్యోమనౌకతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సునీత, విల్మోర్‌ను భూమ్మీదకు తీసుకురావాలని నాసా భావిస్తున్నట్లు సమాచారం. ఇక ఇద్దరినీ స్టార్‌లైనర్‌లో తీసుకురావాలా? లేదా క్రూ డ్రాగన్‌ను ఉపయోగించాలా? అన్నదానిపై వచ్చే వారం నాసా నిర్ణయం తీసుకోనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వ్యోమగాములు అంతరిక్ష కేంద్రంలో సురక్షితంగానే ఉన్నారని, వారికి కావాల్సిన సౌకర్యాలు ఉన్నాయని నాసా తెలిపింది. అయితే, ఇలా ఎక్కువ రోజులు అంతరిక్ష కేంద్రంలో ఉంటే వీరికి అనారోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 15 నుంచి పవిత్రోత్సవాలు

తిరుమల, ఆగస్టు 10 తిరుమల శ్రీవారి ఆలయంలో 3 రోజులపాటు పవిత్రోత్సవాలను టీటీడీ నిర్వహించనుంది. ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజులపాటు జరిగే పవిత్రోత్సవాలకు 14న అంకురార్పణం శాస్త్రక్తంగా జరగనుంది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక జరిగిన దోషాలు, భక్తులు యాత్రికలు తెలియక చేసిన తప్పులు వల్ల ఈ దోషం రాకుండా నివృత్తి కోసం టీటీడీ ఏటా పవిత్రోత్సవాలు నిర్వహిస్తోంది. శ్రీవారి ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలను అర్చకులు నిర్వహించనున్నారు. తిరుమల ఆలయంలో 15-16 శతాబ్దాల వరకు పవిత్రోత్సవాలు జరిగినట్టు ఆధారాలు ఉండగా, 1962 నుంచి టిటిడి పవిత్రోత్సవాలను పునరుద్ధరించింది. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉత్సవమూర్తులకు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు అర్చకులు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇస్తారు. 15న పవిత్రాల ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్న టిటిడి.. పవిత్రోత్సవాల్లో ఆగస్టు 14న జరగనున్న అంకురార్పణ తో సహస్రదీపాలంకార సేవను రద్దు చేసింది. 15న తిరుప్పావడతోపాటు 15 నుండి 17 వరకు 3 రోజులు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు కూడా రద్దు చేసింది టిటిడి.

## ఆళ్ళగడ్డ లోని అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



అళ్లగడ్డ,ఆళ్ళగడ్డ లోని అన్నా క్యాంటీన్ పనులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ఘనత టీడీపి అదినేత చంద్రబాబు దే నని అన్నారు. అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపుతున్నారన్నారు. సైకో జగన్ రెడ్డి పాలనలో పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటిన్లు రద్దు చేశారని మండిపడ్డారు. పేదవారు ఎవరు ఇబ్బంది పడకూడదనే మన ప్రభుత్వం రాగానే మళ్లీ అన్న క్యాంటీన్ అమల్లోకి తెస్తున్నామన్నారు. ఈ అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే టిఫిన్ , భోజనం ఏర్పాటు చేశామన్నారు. ఈ అన్నా క్యాంటీన్లో ప్రతి పేదవారికి మూడు పూటలా భోజనం అందుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే ఉన్నామన్నారు. ఆళ్ళగడ్డ కు 2 అన్నా క్యాంటీన్లు తీస్కొస్తా అని నేను గతంలో మాటివ్వడం జరిగింది... ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు , మంత్రి నారాయణ ల సహకారంతో 2వ విడతలో 2 వ అన్నా క్యాంటీన్ ను తీస్కొస్తానని తెలిపారు. మొదటి అన్నా క్యాంటీన్ లో ఇప్పటికే దాదాపు 95% వరకు పనులు కూడా పూర్తయ్యాయని అన్నారు. ఈ అన్నా క్యాంటీన్ ను ఆగష్టు 15 కు ప్రారంభిస్తాం...ప్రతి పేదవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి...శవ రాజకీయాలు చేస్తూ పేదోడి నోటికాడ కూడును లాగేసిన సైకో జగన్కు ప్రజలు బాగానే బుద్ధి చెప్పారన్నారు. ప్రజల క్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడే ఉంటుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతోమంది బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆదుకున్నారు. వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలిచారు. ఈ జగన్ పరామర్శించడానికి వచ్చి పథకాల గురించి మాట్లాడుతున్నాడు తప్ప బాధిత కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయలేదని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు మండిపడ్డారు. ఎవరికైనా ఏదైనా జరిగితే చుట్టం చూపుగా రావడం వచ్చి శవ రాజకీయాలు చేయడం తప్ప చేసేదేమీ లేదని భూమా అఖిల ప్రియ అన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు.

### ఉపాధ్యాయుల సంక్షేమమే యుటిఎఫ్ లక్ష్యం - జె.ఎల్లప్ప

నందవరం,ఉపాధ్యాయులు సమస్యలపై నిరంతరము పోరాటం చేస్తూ వారి సమస్యల సాధనకు ముందుండి పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే యుటిఎఫ్ లక్ష్యమని యుటిఎఫ్ నాయకులు దావీదు ,ఎల్లప్ప దేవపాల్ లు తెలిపారు. శనివారం నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామ సర్కిల్ నందు యూటీఎఫ్ నాయకులు యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ పతాకాన్ని ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 ఆగస్టు10న ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన సంఘం నేటికి 50సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా స్వర్ణోత్సవ పతాకాన్ని ముగతి సర్కిల్ నందు సీనియర్ నాయకులు దేవసహాయం, అబ్దుల్ రహేమాన్, ఆంజనేయులు ఆవిష్కరించారు. మండల అధ్యక్ష ు ప్రధానకార్యదర్శులు వెంకట్రాముడు, నీలి నాగరాజు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు యస్.దావీదు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప,జిల్లా కార్యదర్శి దేవపాల్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం ప్రాంతీయవాదం,క్యాడర్ల వారిగా,మేనేజ్మెంట్ ల వారిగా విడిపోయిన ఉపాధ్యాయులను ఏకతాటిపైకి తీసుకరావడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్త సంఘంగా యుటిఎఫ్ ఏర్పాటుకు దారి తీసిందన్నారు .ఆనాటి నుండి ఈరోజు వరకు ఉపాధ్యాయ సమస్యల పైన,విద్యారంగ సమస్యలపైన నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు యుటిఎఫ్ సాధించిందన్నారు. ముఖ్యంగా అప్రెంటీస్ వ్యవస్థ రద్దు,బదిలీలో కౌన్సిలింగ్ విధానం,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు,ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంటు స్కీం,నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో యుటిఎఫ్ కృషి అమోఘం అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, జీవో 117ను రద్దు , సిపిఎస్, జిపిఎస్ రద్దుకై పోరాటాలు నిర్వహించి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారి నాగరాజు, శ్రీనివాసులు నరసింహులు,వీరభద్రయ్య, ఉసేనీ,నాగరాజు, వరమేష్ ,దుబ్బన్న,భాగ్యరాజు,గుమ్మల బాబు కె.రాజు,ఇస్సాక్.యం.రాజు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనుతోనే నా జీవితం

శ్రీకాకుళం, ఆగస్టు 10 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సతీమణి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని క్యారెక్టర్ లేని మహిళగా ప్రచారం చేస్తున్నారని .. వారి కుటుంబ వ్యవహారం .. వారితోనే తేల్చుకోవాలని తనను లాగవద్దని దివ్వల మాధురీ అనే మహిళ ప్రెస్ మీట్ పెట్టారు. దువ్వాడ శ్రీనివాస్ .. వేరే మహిళతో సహజీవనం చేస్తూ ఇంటికి రావడం లేదని ఆయన కుమార్తెలు గురువారం రాత్రి దివ్వల మాధురి ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో దివ్వల మాధురి తన భర్తను ట్రాప్ చేసిందని దువ్వాడ వాణి ఆరోపించారు. ఈ ఆరోపణలపై దివ్వల మాధురి ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చారు. దువ్వాడ వాణి తన భర్తను వద్దనుకున్నారని.. తనకు అసెంబ్లీ టిక్కెట్ చాలనుకున్నారని ఆరోపించారు. తాను ఆత్మహత్య చేసుకోవాలనుకున్న ఓ దశలో దువ్వాడ శ్రీనివాస్ తనకు అండగా ఉ న్నారని .. ఆయన ఓ ఫ్రెండ్, ఫీలాసపర్ ఇంకా అన్నీ అని ఆమె చెప్పుకొచ్చారు. ఆయన చాలా నిజాయితీ పరుడని చెప్పుకొచ్చారు. ఆయనను ట్రాప్ చేయడానికి ఆయన వద్ద ఆస్తులేమీ లేవన్నారు. ఆయనకు ఉన్న ఆస్తులన్నీ కుటుంబానికి రాసిచ్చారని ఇంకా ఎం ఆశించి ట్రాప్ చేస్తామని దివ్వల మాధురి ప్రశ్నించారు. దువ్వాడ శ్రీనివాస్ ఎలక్షన్ కోసం తానే పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టానని తెలిపారు. ఆ విషయం వైసీపీ క్యాడర్ మొత్తానికి తెలుసన్నారు. ఎవరితో అయినా కలిసి ఉండే హక్కు తనకు ఉందన్నారు. తమది ఇల్లీగల్ ఎఫైర్ కాదని స్పష్టం చేశారు. దువ్వాడ వాణి కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే ఆమె తన భర్తతో కూర్చుని పరిష్కరించుకోవాలని.. మధ్యలో తనపై ఆరోపణలు చేయకూడదని అన్నారు. తనపై ఆరోపణలు చేసింది కాబట్టే మీడియా ముందుకు వచ్చానన్నారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని..తనను క్యారెక్టర్ లేనిదానిగా చేస్తే.. తన భవిష్యత్ కు ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు.

# తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతం

## వచ్చే శుక్రవారం కోసం భారీగా ఏర్పాట్లు



తిరుపతి,ఆగస్ట్ 10(: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీవ్రతం నిర్వహణకు టీటీడీ ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 16 న శుక్రవారం వరలక్ష్మి వ్రతం వైభవంగా జరపనుంది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. వరలక్ష్మి వ్రతం రోజు తెల్లవారుజామున మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించనున్న అర్చకులు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలోని ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా జరపనున్నారు. ఈమేరకు వ్రతం నిర్వహణ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక వడ టిటిడి అందజేయనుంది.వరలక్ష్మి వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ఆర్జితసేవలైన అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, కుంకుమార్చన, వేదాశీర్వచనం, బ్రేక్ దర్శనం, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. మహామంగళ దేవత గా లక్ష్మి అవతారమై వెలసిన అలమేలు మంగమ్మ తిరుచానూరు ఆలయంలో జగత్కల్యాణం కోసం అవతరించిందని భావించే భక్తులు వరలక్ష్మి వ్రతంలో పాల్గొంటే విశేష ఫలాలు చేకూరుతాయని నమ్మకం.వ్రతం చేసే రోజున ఉదయాన్నే మంగళ స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి ఆలయంలో అర్చకులు ఏర్పాటుచేసిన మండపంలో కొలువైన వరలక్ష్మి దేవిని దర్శిస్తారు. వరలక్ష్మి వ్రతం రోజు అమ్మవారికి ఆభరణాలను అలంకరిస్తారు. లక్ష్మీమాతను పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం అర్చకులు ఆవాహనం చేసి షోడశోపచార పూజలు చేస్తారు. రక్ష కట్టిన తరువాత పసుపు, కుంకుమ, పూలతో వ్రతాన్ని సుసంపన్నం గావించి, వ్రతమహత్యం కథను అర్చకులు పటిస్తారు.

# భవిష్యత్ ప్రణాళిక అవశ్యం !---- ఆధ్యాత్మికం

తిరుమల,ఆగస్ట్10: జీవితంలో ప్రణాళిక అవసరం. ప్రణాళికాబద్ధంగా జీవితాన్ని విభజించుకుని సాగాలి. ఈ క్రమంలో భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలా మందికి ఉండదు. ఎందుకంటే మనం వర్తమానానికి బందీలం. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించే దానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి.సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

# ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థులకు కొత్త కష్టం

విశాఖపట్టణం,ఆగస్టు 10 ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చి రెండు నెలలు అయింది. అప్పుడే మరో ఎన్నిక వచ్చింది. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నిక. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక. వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ రాజీనామా చేసి వేరే పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. వైసీపీ కూడా ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది. అయితే స్థానిక సంస్థల ఓటర్లు అంతా తమ వారే కాబట్టి గెలిచి తీరుతామని ఎన్నికల బరిలో నిలవాల్సిందేనని జగన్ నిర్ణయించుకున్నారు. టీడీపీని ఢీకొట్టాలంటే సీనియర్ నేత అవసరమని బొత్స సత్యనారాయణ పేరు ఖరారు చేశారు. తానే స్వయంగా ఓటర్లను ఇంటికి పిలిపించుకుని మాట్లాడి.. పక్క చూపులు చూడవద్దని కోరుతున్నారు. అటు నుంచి అటు క్యాంపునకు తరలిస్తున్నారు. అయితే వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైనం చూసి ఆ పార్టీ ఓటర్లు ఆశలు పెంచుకుంటున్నారు. ఎంతిస్తారని ఆరా తీస్తున్నారు. పాడేరు, అరకు నియోజకవర్గాలకు చెందిన వైసీపీ స్థానిక ప్రతినిధులతో జగన్ బుధవారం సమావేశమయ్యారు. గురువారం మరో మూడు నియోజకవర్గాల వారితో సమావేశమయ్యారు. శుక్రవారం కూడా కొంత మంది స్థానిక సంస్థల ఓటర్లతో సమావేశం అయి.. వారికి తన సందేశం ఇస్తారు. తర్వాత అందర్నీ క్యాంపులకు తరలిస్తారు. తమకు ఆరు వందల మంది ఓటర్ల మద్దతు ఉందని.. టీడీపీ కూటమికి రెండు వందల యాభై మంది కూడా మద్దతు లేదని వైసీపీ వాదిస్తోంది. క్యాంపులకు తీసుకెళ్తారని ముందే తెలియడంతో వైసీపీ ఓటర్లు కుటుంబాలతో సహా వచ్చేశారు. అందర్నీ విహారయాత్రకు తీసుకెళ్లారు. నెలాఖరున పోలింగ్ జరిగే వరకూ వారిని వైసీపీ అధినాయకత్వం జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంది. వందల మందిని ఇలా విహారయాత్రకు తీసుకెళ్లి దాదాపుగా ఇరవై రోజుల పాటు చూసుకోవాల్సి ఉంటుంది. ఓటర్లే కాదు.. వారి కుటుంబసభ్యులు కూడా రావడంతో పెనుభారంగా మారుతోంది.గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేవి. గతంలో వైసీపీ తరపున వంశీకృష్ణ శ్రీనివాస్ ఏకగ్రీవంగానే ఎన్నికయ్యారు. అలా ఎన్నికలు జరిగితే స్థానిక సంస్థల ప్రతినిధులకు ఓటు వేసే అవకాశం ఉండదు. ఎవరూ ఓటు అడగరు. కానీ హోరాహోరీ పోరు సాగుతున్నప్పుడు మాత్రం వారికి లక్కీ చాన్స్ వచ్చినట్లే. ఎందుకంటే. స్థానిక సంస్థల్లో అత్యధిక మంది ఎంపీటీసీలు ఉంటారు.

# అంటువ్యాధులకు తోడు జ్వరాలు

## భయంతో ఆస్పత్రులకు పరుగు

విజయవాడ,ఆగస్ట్10(: వర్షాలు తగ్గి వరద నుంచి కోలుకుంటున్న ప్రజలకు అంటువ్యాధులు తప్పడం లేదు. దీనికితోడు ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల జ్వరాలతో బాధపడుతున్నారు. సామాన్య జ్వరాలా లేక డెంగ్యూ లాంటి జ్వారాలో అర్థం కాక హైరానా పడుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు జ్వరపీడితులు ఎక్కువయ్యారు. వైరల్ ఫీవర్‌తో పాటు కీళ్ల నొప్పులతో అస్పత్రలు చుట్టూ తిరుగుతున్నారు. నిన్నటి వరకు వర్షాలు, వరదలతో ఉక్కిరిబిక్కిరైన జనం ప్రస్తుతం వైరల్ జ్వరాలతో తల్లడిల్లుతున్నారు. గత కొద్దిరోజుల నుంచి అనేక గ్రామాల్లో దగ్గు, జలుబులు తీవ్రరూపం దాల్చడమే కాకుండా చాలా మంది జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు వైరల్ ఫీవర్‌లుగా అధికారికంగా పేర్కొంటున్నప్పటికీ లక్షణాలు మాత్రం మలేరియా, టైఫాయిడ్‌లను పోలినట్లుగానే ఉంటున్నాయి. జ్వరాలు జనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. జ్వరాల తీవ్రత పెరుగుతుండడంతో వైద్య,ఆరోగ్యశాఖ అప్రమత్తమై మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసింది. వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికి పారిశుధ్య సమస్య కారణంగా వైరల్ జ్వరాలు విఖృంభిస్తున్నాయంటున్నారు. వాతావరణం లో వేడితీవ్రత తగ్గకపోవడం అలాగే వర్షాల కారణంగా నీరు నిలిచి ఉంటున్నందున ఈగలు, దోమలు వృద్ధి చెందిన వైరల్ జ్వరాలతో పాటు డయేరియా లాంటి రోగాలు విస్తరిస్తున్నాయంటున్నారు. అలాగే జ్వరాలకు తోడుగా దగ్గు, జలుబు కూడా సాధారణ ప్రజానీకాన్ని సతమతం చేస్తోంది. కొన్ని రోజుల నుంచి ఓ వైపు జ్వరాలు, మరోవైపు డయేరియా, దగ్గు, జలుబు లాంటివి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వర బాధితులు క్యూ కడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ రక్త పరీక్షల నమూనా శిబిరాలను సైతం చేపట్టింది. చాలా ప్రైవేటు ఆసుపత్రులు జ్వర బాధితులతో కిటకిటలాడు తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల ల్యాబోరేటరీల్లో మాత్రం టైఫాయిడ్, మలేరియాలు కూడా నిర్ధారణ అవుతున్నట్లు చెబుతున్నారు. వరద ప్రాంతంతో పాటు పలు గ్రామాల్లో దోమల మందులను పిచ్‌కారి చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి చర్యలను చేపడుతు న్నప్పటికి పారిశుధ్య సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. మురికి కాలువలతో పాటు గుంతల్లో నిలిచిపోయిన నీటికారణంగా ఈగలు, దోమలు తీవ్రంగా ప్రబలుతున్నాయంటున్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో కూడా జ్వరాలు తీవ్రంగా విస్తరించడానికి కారణమవున్నాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. మరో రెండు నెలల పాటు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోనట్లయితే ఈ జ్వరాలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం లేకపోలేదంటున్నారు.

# ఎక్సైజ్ పాలసీ అధ్యయనం కోసం బృందం

గుంటూరు, ఆగస్టు 10, నూతన మద్యం పాలసీని తీసుకురావాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. 2014 ? 2024 మధ్య ఎక్సైజ్ పాలసీల మధ్య తేడా, ఎలా ముందుకు వెళ్ళాలన్న దానిపై రాష్ట్ర కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. 2014-19తో పోలిస్తే ప్రస్తుత పాలసీ ఫ్రేమ్‌వర్క్ లోపభూయిష్టంగా లేకుండా, పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. పర్యవేక్షణలో అంతరాలు, విఫలమైన ఎక్సైజ్ శాఖ పునర్ని ర్మాణం, నేరాలు, ఆదాయ నష్టాల పెరుగుదలకు దారి తీశాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల మద్యం పాలసీల అధ్యయనానికి కమిటీని కూడా ఏర్పాటు చేసింది.ఈ నేపథ్యంలోనే రానున్న నెలన్నర రోజుల్లో ఎక్సైజ్ శాఖను మెరుగైన పర్యవేక్షణ, నియంత్రణకై ఏకీక?త పరిపాలన విధానం క్రిందకు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎక్సైజ్ శాఖను పునర్నిర్మించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరింది. ప్రస్తుతం ఉన్న ఎస్‌ఈబీని రద్దు చేసి, ఎక్సైజ్ లో కలిపే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది.మద్యం రిటైల్ అమ్మకాలు, ప్రొక్యూర్‌మెంట్, క్వాలిటీ కంట్రోల్, ధరల నిర్ధారణ విధానాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. మంత్రివర్గం తుది ఆమోదానికి ముందు ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనను అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.సెప్టెంబర్ 5, 2024 నాటికి ఆమోదం ప్రక్రియను పూర్తి చేసి, 1 అక్టోబర్, 2024 నుండి కొత్త మద్యం విధానం అమలు చేయాలన్నది ఏపీ సర్కార్ లక్ష్యంగా ఉంది. కొత్తగా అమల్లోకి రానున్న నూతన మద్యం విధానంలో రాష్ట్రంలోకి అక్రమ మద్యం రవాణా, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేట్టు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేకాక అల్పాదాయ వర్గాల వారికి అందుబాటు ధరలకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు అవకాశం కలుగుతుందని కేబినెట్ అంశాలను వివరించిన మంత్రి పార్థసారథి తెలిపారు.రానున్న 60-65 రోజుల్లో మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పారదర్శకంగా మద్యం సేకరణ విధానాన్ని ఆటోమేటెడ్ సిస్టం క్రింద అందుబాటులోకి తీసుకురానున్నామని అంతేకాక, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్గదర్శకాలకు అనుగుణంగా కాంప్రహెన్సివ్ క్వాలిటీ కంట్రోల్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు మంత్రి పర్థసారథి వివరించారు. అక్రమ మద్యం నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న డీ-అడిక్షన్, రిహాబీటేషన్ విధానాన్ని అధికారుల బృందం అధ్యయనం చేయనుంది. కూడా సమర్థవంతంగా ఆ కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టనుంది. దేశవ్యాప్తంగా అమలవుతోన్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడానికి ఈ అధ్యయన బృందాలు పర్యటిస్తున్నాయి.2019-24లో గత ప్రభుత్వం ఎక్సైజ్ విధానాన్ని అస్తవ్యస్తం చేయడంతో చాలా దుష్పరిణామాలు చోటుచేసుకున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు. ముఖ్యంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్మకాలు 232 లక్షల కేసులకు, బీరు అమ్మకాలు 436 లక్షల కేసులకు పడిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఆ సమయంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు మద్యం అమ్మకాల్లో అన్నివిధాలుగా లబ్ధి పొందాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాక, గత ప్రభుత్వం మద్యం అమ్మకాల సప్లై చైన్ ఉత్పత్తి నుంచి రిటైల్ అమ్మకాల వరకు గుత్తాధిపత్యం చెలాయించిందని, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు, జాతీయ స్థాయి ప్రముఖ బ్రాండ్ల మద్యాన్ని మార్కెట్ లో అందుబాటులో లేకుండా చేసిందని, నాణ్యత లేని మద్యం అమ్మకాలతో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం చూపించిందని మంత్రి పార్థసారథి తెలిపారు.ఇప్పటికీ చాలా చోట్ల మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు తక్కువగా జరుగుతున్నాయి. తక్కువ ధరకు లభించే మద్యం మాయమైంది. డిజిటల్ లావాదేవీలు తప్పనిసరి అన్నది ముఖ్యమంత్రి అభిప్రాయం. దీంతో వీటన్నింటి భాగస్వామ్యంతో కొత్త పాలసీ రాబోతోందని రాష్ట్ర కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి వివరించారు.

# అధికారుల నిర్వాకం...ప్రజా ధనం దుర్వినియోగం

విజయవాడ, ఆగస్టు 10 ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ప్రజ ప్రభుత్వాలు ఏర్పాటవుతుంటాయి. అయితే ఆ ప్రభుత్వాలను నడిపించే అధికర వ్యవస్థ మాత్రం మారదు. రిటైర్మెంట్ వరకు ప్రభుత్వ శాఖల్లోనే కొనసాగుతుంటారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల్ని నడిపించే అధికారులు మాత్రం మారుతుంటారు. ఓ అధికారి ఆలోచనల్ని కొనసాగించడానికి మరో అధికారి సుముఖత చూపించక పోవడం వల్ల కోట్లాది రుపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంది. తాజాగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో జరిగిన మార్కఫ్ ఉదంతమే ఇందుకు ఉదాహరణగా నిలుస్తుంది.మార్కెటింగ్ శాఖాధిపతిగా ప్రస్తుత సిఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్న ఉన్న సమయంలో మార్కఫ్ పేరుతో ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ఏర్పాటు చేవారు. వ్యవసాయ మద్దతు ధరలకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి వాటిని నామమాత్రపు మార్జిన్లతో విక్రయించే యోచనతో దీనిని ఏర్పాటు చేశారు. 2021లో మొదలైన ఆలోచన 2022నాటికి కార్యరూపం దాల్చింది. 2022 డిసెంబర్‌లో ప్రద్యుమ్నకు బదిలీ కావడంతో మార్కఫ్ అటకెక్కింది.ఆయన తర్వాత బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్ పాండే దాని మీద ఆసక్తి చూపించలేదు. అనవసరమైన వ్యవహారంగా భావించారు. అప్పటికే దాని మీద పెట్టిన కోట్లాది రుపాయలు వృధా అయ్యాయి. కోట్లాది రుపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్యాకింగ్ యూనిట్లు, గోడౌన్లు నిరుపయోగంగా మారాయి. లాభసాటి వ్యాపారం కోసం ప్రారంభించిన సంస్థ అధికారుల ఈగో సమస్యలతో అర్థాంతరంగా అటకెక్కింది.మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించని సమయంలో మార్క్ ఫెడ్ ద్వారా కనీస గిట్టుబాటు ధరలకు మినుములు, కందులు, ధాన్యం, బెల్లం వంటి ఉత్పత్తులను కొనుగోలు చేసి వాటిని ప్యాక్ చేసి రిటైల్ విక్రయాలు చేపట్టాలనేది ఆలోచనతో దీనిని ఏర్పాటు చేశారు.రైతుల నుంచి మద్దతు ధరకు ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా వారికి మేలు చేయడంతో పాటు వాటిని నిల్వ చేసి ప్రభుత్వమే మార్కెట్లలో విక్రయించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పాటైంది. కోవిడ్ సమయంలో మార్కెట్లో నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరిగిపోయిన సమయంలో ప్రభుత్వమే నేరుగా ఆహార ఉత్పత్తులను విక్రయించాలని ప్రణాళికలు రూపొందించారు.ఇందుకోసం గౌడౌన్లు, ప్యాకింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. దాదాపు ఏడెనిమిది నెలలపాటు సాగిన మార్కఫ్ వ్యాపార లావాదేవీల్లో నెలకు రూ.రెండుకోట్ల రుపాయల టర్నోవర్ జరిగేది. రైతు బజార్లు, టీటీడీ, ఐసిడిఎస్ వంటి సంస్థలకు రాగులు, బియ్యం, బెల్లం,శనగపప్పు, కందులు వంటి వాటిని సరఫరా చేశారు. ఇందుకోసం అయా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ప్రతి జిల్లాలో విక్రయాల కోసం స్టాక్ పాయింట్లను, గోడౌన్లను ఏర్పాటు చే?శారు. ఇందుకోసం రూ.10కోట్ల రుపాయల ప్రభుత్వం ఖర్చు చేసింది.మార్కఫ్ వ్యవహారంలో కనీసం రెండున్నరేళ్ల పాటు వ్యాపార లావాదేవీలు జరిగితే వ్యాపారం లాభాల బాట పడుతుందని సంస్థను ఏర్పాటు చేసే సమయంలో అంచనా వేశారు. కానీ ఏనిమిది నెలలు కూడా దానిని నడపలేదు. ఈ క్రమంలో ప్రజల డబ్బు వృధా అవుతుందని అధికారులు ఆలోచించలేదు.విజయ బ్రాండ్ తరహాలో బియ్యం, కందిపప్పు, మినుములు, బెల్లం, రాగులు వంటి ఉత్పత్తుల్ని మార్కెట్ ధరలకంటే తక్కువకే విక్రయించే అవకాశం ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లలో రిటైల్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు చౌకధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు లభించేవి. ఈ ఆలోచన మంచిదే అయినా ఒకరు ప్రారంభించిన ఆలోచనను మరొకరు కొనసాగించడానికి బ్యూరోక్రసీ ఇష్టపడకపోవడమే అసలు సమస్యగా కనిపిస్తోంది.నాణ్యమైన బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో మార్కఫ్ కార్యక్రమాలు కొనసాగి ఉంటే ప్రజలకు మేలు జరిగి ఉండేది. మార్కఫ్ లావాదేవీలు నడిచిన సమయంలో కందులు కిలో రూ.100కు కొని వాటిని గ్రేడింగ్ చేసి రూ.120కు రైతు బజార్లలో విక్రయించేవారు. టీటీడీకి శనగలు సరఫరా చేసేవారు. ఐసీడీఎస్‌కు రాగులు, రాగిపిండి సరఫరా చేసేవారు.కనీస మద్దతు ధరలకు కొన్న వ్యవసాయ ఉత్పత్తులను నామమాత్రపు మార్జిన్‌కు మార్కెట్లలో విక్రయిస్త ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. దీని ద్వారా కొంతమందికి ఉపాధి లభించేది. మార్కెటింగ్ శాఖ నుంచి ప్రద్యుమ్న మారిపోవడంతో ప్రాధాన్యతలు మారిపోయాయిఏపీ ప్రభుత్వ శాఖల్లో ఇప్పుడు కన్సల్టెన్సీల దందా నడుస్తోంది. ప్రతి శాఖలో కన్సల్టెంట్లు చొరబడటం ఏదో ఒక కొత్త ఆలోచనతో శాఖాధిపతుల్ని ఒప్పించడం అందులో కమిషన్లు కొట్టేయడం పరిపాటిగా మారిందివ్యవసాయ అనుబంధ శాఖలో సేవలు అందించిన ఓ అంతర్జాతీయ కన్సల్టెన్సీకి గత ప్రభుత్వంలో నెలకు రూ.22లక్షల రుపాయలు చెల్లించినట్టు తెలుస్తోంది. సంబంధిత శాఖలో ఉన్న సీనియర్ అధికారులు, జేడీ స్థాయి అధికారులు రిటైర్మెంట్ వయసుకు దగ్గర్లో ఉండటంతో శాఖాధిపతులు ఈ కన్సల్టెంట్ల సేవలకే మొగ్గు చూపుతున్నారు.ప్రభుత్వ అధికారుల్లో ఆధునికత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకపోవడం కూడా దీనికి ఓ కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారాన్ని తిరిగి కన్సల్టెంట్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ల రూపంలో కొత్త ఆలోచనలకు వాడుకుంటున్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేసిన కన్సల్టెన్సీ నెలకు రూ.22లక్షలు బిల్లులు చెల్లించి ఆ శాఖకు ఏమి సేవలు అందించింది అనేది మాత్రం ఎవరికి తెలీదు.

# నందికొట్కూరులో సిద్ధార్థరెడ్డికి చెక్...

కర్నూలు, ఆగస్టు 10, ఉమ్మడి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హవాకు టీడీపీ పూర్తి స్థాయిలో చెక్ పెడుతోంది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో పసుపు జెండా ఎగిరింది. ఇప్పుడు మున్సిపాలిటీ లో పాగా వేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా మున్సిపాలిటీ లో ఉన్న కౌన్సిలర్లు ను తన వైపు తిప్పుకుంది. మున్సిపాలిటీపై పసుపు జెండా ను ఎగుర వేసేందుకు సిద్ధమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిది. 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో కేవలం రెండు మున్సిపాలిటీల్లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. ఎన్నికల తర్వాత ఈ లెక్కలు మారుతున్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరులో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ ఖాతాలో ఉన్న నందికొట్కూరు పురపాలక ను ప్రస్తుతం టీడీపీ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. రెండు మూడు నెలల్లో క్రితం మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి కి గుడ్ బై చెప్పి సైకిల్ ఎక్కారు. మూడేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఏకపక్షంగా మున్సిపాలిటీలను చేజిక్కించుకుంది. అధికారంలోకి కూటమి రావడంతో ఇపుడు టీడీపీ నేతలు పట్టు సాధించుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉండగా వైసీపీ 21,ఇండిపెండెంట్ 7 టిడిపి 1 గా గెలుపొందారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కనుసన్నల్లోనే పురపాలక సంఘం నడిచేది. అక్కడ ఎమ్మెల్యేగా ఎవరున్నా కూడా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హవా నడిచేది. అయితే వైసీపీ అధికారం కోల్పోవడం... టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు జంప్ జిలానిలు అయ్యారు. ప్రధానంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గంగా ఉన్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో సహా కొంత మంది కౌన్సిలర్లు వైసీపీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కారు. దింతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వర్గం పూర్తిగా టీడీపీలో చేరిపోయినట్లయిందినంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలుపొందాలన్న సిద్ధార్థ రెడ్డి ఆశీస్సులు కచ్చితంగా కావాల్సిందే. ఎమ్మెల్యే అయినప్పటికీ సిద్ధార్థ రెడ్డి చెప్పిందే అక్కడ నడుస్తుంది అనటంలో అతిగా శక్తి లేదు. మున్ముందు కూడా సిద్ధార్థ రెడ్డి వర్గాన్ని బలహీన పరిచి నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌ను బలపర్చడానికి టీడీపీ నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

# గవర్నర్ గిరిపై టీడీపీ నేతల కన్ను

విజయవాడ, ఆగస్టు 10, (న్యూస్ పల్స్) తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ పదవుల సందడి ప్రారంభమైంది. ఇదే విషయాన్ని పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో చంద్రబాబు వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి అన్ని రకాల పదవులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. మూడు పార్టీల కూటమి కావడంతో ఒకటికి రెండుసార్లు ఆలోచించి పదవులు కేటాయించాల్సి ఉంటుంది. అయినా సరే తెలుగుదేశం పార్టీకి తొలి ప్రాధాన్యం అని చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. అయితే నామినేటెడ్ పదవులు విషయంలో గ్రామస్థాయి కార్యకర్త నుంచి మాజీ మంత్రుల వరకు కాచుకొని కూర్చున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు ఉన్నారు. అవసరాలు రీత్యా వారు పక్కకు తప్పుకున్నారు. వారసులకు ఛాన్స్ ఇచ్చారు. అయినా సరే గౌరవప్రదమైన రిటైర్మెంట్ ను కోరుకుంటున్నారు. అటువంటి వారిలో పూసపాటి అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు లాంటి వారు ఉన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి వీరు పని చేస్తున్నారు. చంద్రబాబుకు సమకాలీకులు. అత్యంత సన్నిహితమైన నాయకులు. చంద్రబాబుకు కావాల్సిన వారు కూడా. అయితేవీరికి రాజ్యసభ పదవులు కానీ.. అంతకుమించి పదవులు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. వారు కూడా దానికోసమే ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. వీరికి చిన్నా చితకా పదవులు ఇస్తే తీసుకునే ఛాన్స్ లేదు. అది హుందాగా ఉండదు కూడా. అందుకే వీరి విషయంలో చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.అశోక్ గజపతిరాజు సీనియర్ నాయకుడు. విజయనగరం సంస్థానాధీశుడు. పార్టీ కోసం కష్టపడ్డారు. చంద్రబాబు వెన్నంట నడిచారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. ఈసారి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తన కుమార్తెకు అసెంబ్లీకి పంపించారు. అయితే అశోక్ గజపతి రాజుకు టీటీడీ చైర్మన్ పదవిని ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అందుకు ఆయన సున్నితంగానే తిరస్కరించినట్లు సమాచారం. ఆయన మనసు గవర్నర్ పదవి పై ఉన్నట్లు తెలుస్తోంది.ఆ పదవితోనే తాను రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అశోక్ చెబుతున్నట్లు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.యనమల రామకృష్ణుడు సైతం చంద్రబాబుకు అత్యంత సన్నిహిత నేత. ఆర్థిక శాఖ మంత్రిగా, శాసనసభ స్పీకర్ గా సేవలందించారు. టిడిపి క్లిష్ట సమయంలో ట్రబుల్ షూటర్ గా పని చేశారు. అందుకే ఆయన సైతం తనకు మంచి పదవి కావాలని కోరుకుంటున్నారు. అప్పుడే హుందాగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెబుతున్నారు. అయితే చంద్రబాబు ఆయనకు రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. కానీ రామకృష్ణుడు మాత్రం పెద్దగా ఆసక్తి చూపలేదని సమాచారం. జాతీయ రాజకీయాలకంటే గవర్నర్ గిరి కావాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీది కీలక పాత్ర. ఆ పార్టీకి ఉన్న 16 పార్లమెంట్ స్థానాలతోనే ఎన్డీఏ నిలబడింది. అందుకే తెలుగుదేశం పార్టీకి కేంద్రంలో ప్రాధాన్యం దక్కుతోంది. ఈ నేపథ్యంలోనే తెలుగుదేశం పార్టీకి ఒక గవర్నర్ పోస్ట్ వచ్చే అవకాశం ఉంది. దానికోసమే ఈ ఇద్దరు నేతలు పోటీ పడుతున్నారు. అయితే ఇద్దరూ కావాల్సినవారు, ఆపై సన్నిహితులు కావడంతో చంద్రబాబు ఎవరి వైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

## బాధితులకు రక్తం అవసరం అయినప్పుడు గుర్తుకొచ్చేది ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్...



శ్రీ ప్రస్తానం బనగానపల్లె 10 ఆగస్టు 2024:నంద్యాల జిల్లా ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల లోని వివేకానంద ఆడిటోరియం, రామక్రిష్ణ డిగ్రీ కాలేజ్ నందు స్వచ్ఛంద సంస్థల ఆత్మీయ సమావేశం నందు ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి కి ఉత్తమ ప్రతినిధి ప్రశంస పత్రం, మెమెంటో తో సన్మానించిన ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు స్వాతి మరియు అతిధులు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి మాట్లాడుతూ భాదితులకు ఏ సమయమైన రక్తం కావాలని ఫోన్ చేసినప్పటికీ వెంటనే స్పందించి సమయానికి రక్తాన్ని అందించే మంచి ఆదర్శం గల ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సంస్థ కు ఈ అవార్డు రావడం ద్వారా నా స్థాయి కి కారకులైన మరియు నాకు సహకరిస్తున్న నా మిత్రులకు కృతజ్ఞతలు అలాగే యువత బాధ్యతగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే దేశంలో రక్త కొరత ఉండదని నేను ఇప్పటికీ నా జీవితంలో 24 సార్లు రక్తదానం చేశానని వేల మందికి పైగా అరుపులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను రక్తం అందించినట్లు తెలిపారు..

## మానవత్వం చాటుకున్న పోచ వెంకటశిలారెడ్డి



సంజామల, ఆగస్టు 10 శ్రీ ప్రస్థానం న్యూస్: సంజామల మండల పరిధిలోని ముక్క ముళ్ళకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని మంచా సుకన్య తో 13 సంవత్సరాల పాప కొన్ని రోజుల నుంచి కాలేయ సమస్యతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నేత పోచ వెంకట శిలా రెడ్డి బాలిక పట్ల తన పెద్ద మనసు చాటుకున్నారు. మంచాసుకన్య కుటుంబ సభ్యులకు ఆయన అండగా నిలిచి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత, మాజీ సర్పంచ్ పోచ వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్ ను సందర్శించిన డిస్ట్రిక్ నోడల్ ఆఫీసర్ .. జగదీశ్ రెడ్డి.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:- మండల పరిధిలోనియల్లావత్తుల గ్రామంలో శనివారం నిర్వహించిన ఫ్యామిలి డాక్టర్ ప్రొగ్రాముకు డిస్టిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీస్ రెడ్డి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలి డాక్టర్ పోగ్రాములో, బీపి, షుగర్, పేషంట్లకు ప్రతి నెలకు సరిపడు మందులు, టాబ్లెట్స్ ఇస్తున్నార లేదా అని తెలుసుకోవడము జరిగిందన్నారు. మరిము సీజనల్ వ్యాధులకు ముందులు ఇస్తున్నార లేదా అని తెలుసుకున్నామన్నారు.అది విధంగా లెప్రసి సర్వే, డయోరియా డ్రై డే, ఫ్రైడ్ వాటర్ టెస్టింగ్ మరియు రికార్డులను పరిశీలించి, డాక్టర్ శివమోహన్ ద్వారా తెలుసు కోవడము జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శాంతి, ఎంపి హెచ్ ఎ కిరణ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్.. కలామ్ బాష, జ్యోతి, రవణమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల12 వ తేదీ నుంచి గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం.

దొర్నిపాడు,ఆగస్టు:10, శ్రీ ప్రస్థానం న్యూస్:- గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక పై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ



నెల12 తేదీ సోమవారం నుండి మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ.శ్రీనివాసులు,శనివారం తెలిపారు..ఈ శిక్షణా తరగతులకు మండల పరిధిలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్,లు ఉదయం 10.00 గంటలకు మండల పరిషత్ కార్యాలయానికి తప్పని సరిగా చేరుకోవాలని ఎంపీడీఓ. తెలిపారు..

# పేదల ఆకలి తీర్చడం కోసమే అన్నా క్యాంటీన్లు.

ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే, భూమా అఖిల ప్రియ.





ఆళ్ళగడ్డ,ఆగస్టు:10, శ్రీ ప్రస్థానం న్యూస్:- రాష్ట్రంలోని ఎంతో మంది అభాగ్యులైన పేదల ఆకలి తీర్చటం కోసమే అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే, శ్రీమతి భూమా అఖిల ప్రియ,తెలిపారు.శనివారము ఆళ్ళగడ్డ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్,పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే , మాట్లాడాతూ రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ఘనత టీడీపి జాతీయ అధ్యక్షులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ "శ్రీ నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు.అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్న ఎన్డీఏ.ప్రభుత్వా నికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపుతున్నారన్నారు.సైకో జగన్ రెడ్డి, పాలనలో పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటిన్లు అర్థాంతరంగా మూసి వేసి పేదల కడపు కొట్టిన వైఎస్.జగన్ కు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆమె విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ అన్న క్యాంటీన్ అమల్లోకి తెచ్చమన్నారని ఆమె అన్నారు..ఈ అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే టిఫిన్, భోజనం ఏర్పాటు చేశామన్నారు.ఈ అన్నా క్యాంటీన్లో ప్రతి పేదవారికి మూడు పూటలా భోజనం అందు తుందని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరు స్తానే ఉన్నామన్నారు.ఆళ్ళగడ్డ కు 2 అన్నా క్యాంటీన్లు తీస్కొస్తా అని నేను గతంలో మాటివ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు,మంత్రి నారాయణ,ల సహకారంతో 2వ విడతలో 2 వ అన్నా క్యాంటీన్,ను కూడా తీస్కొస్తామని తెలిపారు.మొదటి అన్నా క్యాంటీన్,లో ఇప్పటికే దాదాపు 95% వరకు పనులు కూడా పూర్తయ్యాయని అన్నారు.ఈ అన్నా క్యాంటీన్ ను ఆగష్టు 15 కు ప్రారంభిస్తాం...ప్రతి పేదవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.శవ రాజకీయాలు చేస్తూ పేదోడి నోటికాడ కూడును లాగేసిన సైకో జగన్కు ప్రజలు బాగానే బుద్ధి చెప్పారన్నారు.ప్రజల క్షేమం కోసం మాప్రభు త్వం ఎప్పుడు కట్టుబడే ఉంటుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతోమంది బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆదుకున్నారు.వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలిచారు.ఈ జగన్ పరామర్శించ డానికి వచ్చి పథకాల గురించి మాట్లాడుతున్నాడు తప్ప బాదితకుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయలేదని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, మండిపడ్డారు. ఎవరికైనా ఏదైనా జరిగితే చుట్టం చూపుగా రావడం వచ్చి శవ రాజకీయాలు చేయడం తప్ప చేసేదేమీ లేదని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, అన్నారు.

# పది రోజులైనా పూడ్చని గండి.

పట్టించుకోని అధికారులు.
ఆందోళనలో రైతులు. దిగువకు నీరు పారని కాలువ.
పూడ్చని కాలువకు పడిన గండి.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని అప్పనపల్లె గ్రామం వద్ద 19వ బ్లాకు మైనర్ కాలువకు గండిపడి పది రోజులైనప్పటికీ అధికారులు పట్టించుకోలేదు దీంతో దిగువ భాగానికి నీరు పారక ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఈ నెల ఒకటవ తేదీన తెలుగంగ కాలువకు అధికారులు దాదాపు 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీంతో కాలువలో నీటి ప్రవాహ ఉధ్రుతి తీవ్రంగా ఉండింది. ఆ ఉధృతికి తాళలేక 17వ బ్లాకు శ్రీరంగాపురం వద్ద 19వ బ్లాకు అప్పనపల్లి వద్ద మైనర్ కాలువలకు గండ్లు పడ్డాయి. దీంతో నీరు దిగువకు పారక గండి నుంచి వృధాగా పారేవి. గండ్లను గమనించిన అధికారులు మైనర్ కాలువలకు సాగునీటి విడుదలను నిలిపివేశారు. కాలువల్లో నీరు పారకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా అప్పనపల్లి వద్ద ఉన్న మైనర్ కాలువకు ఆ గ్రామంతో పాటు రుద్రవరం, కొండమాయ పల్లె, వెలుగల పల్లె, గ్రామాలకు చెందిన రైతుల వందలాది పొలాలు ఉన్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ లో ఆయా గ్రామాల రైతులు మినుము, మొక్కజొన్న, మిర్చి, ప్రత్తి వంటి పంటలు సాగు చేశారు. అయితే వర్షాలు కురవక పంట ఎండు ముఖం పట్టాయి. కాలువల ద్వారా నీరు పారితే ఎండుతున్న పంటలకు పారించుకోవచ్చునన్న ఆశలతో రైతులు ఎదురుచూపులు చూడ సాగారు. పది రోజులు దాటిన గండిని పూడ్చకపోవడం నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయి నష్టపోతామని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా తెలుగంగ అధికారులు స్పందించి గండిని పూడ్పించి దిగువకు సాగునీటి సరఫరా చేయించి ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరారు.

# ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు తీసుకోవలసిన చర్యల పై ఆరా తీసిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్



కర్నూలు ఆగస్టు 10:జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు తీసుకోవలసిన చర్యల పై కర్నూలులోని ఆయా కళాశాలలు మరియు పాఠశాలల యాజమాన్యాలతో కలిసి సమావేశం నిర్వహించి చర్చించి పలు సూచనలు చేశారు. కళాశాలలు, పాఠశాలల బస్సులలో విద్యార్థులను ఎక్కించెటప్పుడు, దించెటప్పుడు, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త ల పై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడుతూ....ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు పాఠశాలలు, కళాశాలల యజామాన్యాలు స్కూల్ మరియు కళాశాల పని వేళలలో కళాశాలలు, పాఠశాలల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా యాజామన్యాలే వారి సెక్యూరిటి చేత సెల్ఫ్ ట్రాఫిక్ కంట్రోల్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బైక్ రైడింగ్, బైక్ సైలెన్సర్లు తీసి ఎక్కువ శబ్దం చేస్తూ వెళ్తున్న వ్యక్తుల, యువకుల విడియోలు తీసి ప్రజలు పోలీసు అధికారులకు గాని, జిల్లా ఎస్పీ గారికి గాని లేదా కర్నూలు పోలీసు వాట్సప్ నెంబర్ 7777877722 కు గాని పంపించాలన్నారు. అధిక శబ్దం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారి పై పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు.అదే విధంగా పట్టణంలోని బైక్ మెకానిక్ లు అధిక శబ్దం చేసే బైక్ సైలెన్సర్లు బిగించవద్దని, బిగించిన యెడల బైక్ మెకానిక్ ల పై చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ , ఆకతాయిల నుండి ఎదురయ్యే సమస్యల గురించి కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు జిల్లా ఎస్పీ గారికి విన్నవించారు. ఈ విషయం పై జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ శ్రీ జె.బాబు ప్రసాద్, కర్నూలు రెండవ పట్టణ సిఐ నాగరాజా రావు , కర్నూలు లోని 14 ప్రవేట్ మరియు కార్పోరెట్ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాకావిష్కరణలు

ఎమ్మిగనూరు -ఉపాధ్యాయ సమస్యల పరిష్కార దిక్సూచి యుటిఎఫ్ అని రాష్ట్ర కార్యవర్గసభ్యులు యన్.నాగమణి, జిల్లా గౌరవాధ్యక్షుడు యస్.దావీదు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప పేర్కొన్నారు. శనివారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం,1974ఆగస్టు10న ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన సంఘం నేటికి 50సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవ పతాకాన్ని ప్రాంతీయకార్యాలయం నందు యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నాగమణి, సీనియర్ నాయకులు బిజీ మాదన్న లు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50సంల క్రితం ప్రాంతీయవాదం,క్యాడర్ల వారిగా,మేనేజ్మెంట్ ల వారిగా విడిపోయిన ఉపాధ్యాయులను ఏకతాటిపైకి తీసుకరావడం రాష్ట్ర వ్యాప్తసంఘంగా యుటిఎఫ్ ఏర్పాటు అవశ్యకం అయింది.ఆనాటి నుండి ఈరోజు వరకు ఉపాధ్యాయసమస్యలపైన,విద్యారంగ సమస్యలపైన అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయలు యుటిఎఫ్ సాధించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా అప్రెంటీస్ వ్యవస్థ రద్దు,బదిలీలో కౌన్సిలింగ్ విధానం,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు,ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంటు స్కీం,నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో యుటిఎఫ్ కృషి అమోఘం అని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ,ఉూ:117రద్దు , సిపిఎస్ జిపిఎస్ రద్దుకై పోరాటాలు నిర్వహించి సాధించాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు

## 60వ వసంత పెళ్లి వేడుకలు చేసుకున్న దంపతులు.

ఒకరినొకరు పూల మాలలు వేసుకుంటున్న దంపతులు.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రంలోని అమ్మవారి శాల వీధిలోని టంగుటూరి వెంకట చంద్ర శేఖర రావు, ధనలక్ష్మి దంపతులు తమ 60వ వసంత పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా ఈనెల ఏడవ తేదీన జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లంటే నూరేళ్ల జీవితమని ఆ జీవితములో ఎన్నో ఒడిదుడుకులు, సుఖ దుఃఖాలు, భార్య భర్తల మధ్య మనస్పర్ధలు, కోపోద్రేకములు ఉంటాయని అవన్నీ సంతోషముగా ఆస్వాదిస్తూ భార్యాభర్తలు ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసుకుని జీవితం సాగించాలని తెలిపారు. ఇలా మేము ఇద్దరము 60వ వసంత పెళ్లి వేడుకలను జరుపుకుంటున్నందుకు ఎంతో మాకు సంతోషముగా ఉందన్నారు. ఇలా మాలాగే మరి ఎంతో మంది ఇలాంటి పెళ్లి వేడుకలను జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ రక్త బంధువులు,బంధుమిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలోని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుంది..

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్..



కర్నూల్లో 4 నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన మంత్రి టి.జి భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికర్నూలు ఆగస్టు 10 :- రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను అంచలవారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కర్నూలు-1 డిపో గ్యారేజీలో 4 కొత్త బస్సులను పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ జెండా ఊపి ప్రారంభించి అనంతరం బస్సు నడిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను అంచలవారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నుండి కర్నూలు, ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్, ఆదోని నుండి కర్నూలు, కర్నూలు నుండి శ్రీశైలంకు 4 బస్సులను, గత నెలలో ఆరు బస్సులను మొత్తం 10 బస్సులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం రద్దీగా ప్రయాణించే రోడ్లలో ప్రణాళిక బద్ధంగా కొత్త బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి అన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని ముందుగా అన్ని రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు చెప్పారు. కర్నూలు బస్టాండ్లో ప్రజల సౌకర్యాలను ఇంకా అభివృద్ధి పరిచేలా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాలోని ఆర్టీసీని ప్రణాళిక బద్ధంగా అంచలవారిగా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం గత నెలలో 6 బస్సులను ఇప్పుడు 4 బస్సులను మొత్తం పది బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని ఇకనుంచి ఆర్టీసీని ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు,కర్నూలు-1 డిపో మేనేజర్ సుధారాణి, కర్నూలు-2 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం.

శ్రీకాకుళం జిల్లా ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ మరియు ప్రజా రక్షణ భేరి కమిటీ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జాతీయ కార్యదర్శి శ్రీ సురేష్ కంచర్ల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని , సెక్షన్ 2 జె (1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తుదారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని , సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757